Regd. No: H/NL 18

విడిప్రతి 50 పైసలు

శుక్రవారం 24-9-76

A Home
When you are away
From your house
Homely Meals
Decent Rooms
Best service are our specialities
Don't Miss to stay at-
HOTEL
NAVAYUGA
Phone : 76164
1, Bishop Avenue Road
MADRAS - 600004

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 48 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 39

Have Fun in
FASHION
with Handloom
SHIRTINGS
SUITINGS
MODERN STORES
TRUNK ROAD
NELLORE.

# కావలిలో చిట్ ఫండ్ పేరుతో 3 లక్షలు స్వాహా!

## ఒక జవాను భార్య కంపెనీ నడిపింది; ఊరంతా ఎగబడి కట్టారు; ఆఖరున ఆ మహాతల్లి చేతులు వెల్లికిలవేసింది!

చిట్‌ఫండ్ దగాలు, మోసాలు, స్వాహాలు ఈనాడు కొత్తేమీ కాదు. వ్యక్తులు నిర్వహించే చిట్‌ఫండ్లు ఎప్పుడూ ఎగవేతతో ముగుస్తున్నాయేకాని, నమ్మకంగా కొనసాగడంలేదు. విచిత్రమేమిటంటే, ఎన్ని చిట్‌ఫండ్లు బోర్డుతిప్పినా, ఎందరు అమాయకులు మోసపోయినా, ఎందరు పేద మధ్యతరగతివాళ్ళు మునిగి లబోదిబోమంటూ నెత్తినోరు బాదుకున్నా, మళ్ళీ ఎప్పటికప్పుడు ఎక్కడికక్కడ కొత్తచిట్‌ఫండ్ కంపెనీలు వుద్భవించడం, వ్యక్తులు యథాప్రకారం నమ్మి ముడుపులు చెల్లించుకోవడం, చివర్న నోట్లో వ్రేలేసుకోవడం జరుగుతూనేవుంది. గతానుభవం అన్ని విషయాల్లోవలె ఈ విషయంలోనూ వుపయోగపడడంలేదు. శోచనీయమైన విషయం యిది!

—కొరవ 6వ పేజీలో



# నెల్లూరు 'నగరజ్యోతి' ఆరిపోయింది

దేశభక్తికి దారిద్ర్యపు ప్రతిఫలాన్ని పొందిన స్వాతంత్ర్య సమరయోధుడు, 'నగరజ్యోతి' పేరుతో గోడపత్రికను అపూర్వంగా నిర్వహించిన జర్నలిస్టు, నిత్యసంతోషి శ్రీ ఇంద్రగంటి సుబ్రహ్మణ్యం (74) 19 తేది సాయంత్రం కాలధర్మం చెందారు.

సుబ్రహ్మణ్యంగారికి తీవ్రమైన అస్వస్థత ఏమీలేదు. కాళ్ళకు నీరుపట్టిందట; నాలుగు రోజులనుండి యింటివద్దనేవుంటూ చికిత్స పొందుతున్నారట. 19 తేది అవ్యక్తమైన బాధతో పడకమీద నిలువలేకుండగా, హాస్పి

—కొరవ 6వ పేజీలో

హాస్యరాణి రమాప్రభ

శరత్‌బాబు, రావికొండలరావు, రాధాకుమారి, విజయబాల,

కె. కె. శర్మ, చిట్టిబాబు, థమ్,... పొట్టిప్రసాద్

నవ్వుల పంటలు పండించే...




ఆనంద్ స్వరమాధుర్యంతో– శ్రవణపేయమైన సంగీతం.

1976 అక్టోబరు 10 తేది సాయంకాలం

నెల్లూరు టౌనుహాలులో

రేట్లు: 15, 10, 5

టిక్కెట్లు దొరకుచోటు : హోటల్ మంజు - నెల్లూరు.

# గునుపాడు హైస్కూలు విద్యార్థులకు యూనిఫారం!

ప్రధాని ఇందిరాగాంధీ గారి ఇరవై సూత్రాల ఆర్థిక ప్రణాళిక అయితే, మన విద్యాశాఖ, అంటే విద్యామంత్రి ఎం. వి. కృష్ణారావుగారిది పన్నెండు సూత్రాల విద్యా ప్రణాళిక. ఈ ప్రణాళిక ప్రచారానికో, లేక విద్యాసంస్థలను చైతన్యవంతం చేయడానికో విద్యావారోత్సవమంటూ ఒకటి జరపమన్నారు. సెప్టెంబరు 2 నుండి 8 తేది వరకు ప్రతిపూళ్ళో ఇదొక పండగ. ఆ వార్తలు కొన్ని యిస్తున్నాము–

సాధారణంగా యిటువంటి ప్రభుత్వ ప్రేరిత ఉత్సవాలను లాంఛనంగా జరపడం పరిపాటి గూడూరు తాలూకా గునుపాడు హైస్కూలుమాత్రం చిత్తశుద్ధితో, హృదయపూర్వకంగానే జరిపినట్టుంది. ద్వాదశసూత్ర ప్రచారంతో ప్రారంభమైన ఈ వారోత్సవం నిరక్షరాస్యతా నిర్మూలన దినంగా ముగిసింది. హెడ్మాష్టరు శ్రీ ఎ. వి. విజయరామయ్య కేవలం స్థానికులతో సరిపెట్టుకోకుండా, బయటనుండి ఒక డజను మంది ప్రముఖులను రప్పించి ఉపన్యాసాలిప్పించారు. సమితి అధ్యక్షుడు శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డిగారు, నలుగురైదుగురు హైస్కూలు హెడ్మాష్టర్లుకూడా ఈ కార్యక్రమాలలో పాల్గొనడం విశేషం.

ఉపన్యాసాలను వదిలేస్తాం; అన్నీ వూకదంపుడుగానే వుంటాయి. ఈ సందర్భంలో హెడ్మాష్టరు శ్రీ విజయరామయ్య పాఠశాల ప్రగతిని వివరిస్తూ ఒక అద్భుత నివేదిక చదివారు. మనమేకాదు, యితర పాఠశాలలు కూడా తెలుసుకోదగిన ఆసక్తికరమైన అంశాలు కొన్ని వున్నాయి. ఉపన్యాసాలకంటే వాటిని వుదహరిస్తే వుపయోగంగా వుంటుంది. (1) స్థానికవదాన్యుల సహకారంతో స్కూల్లో మంచినీటి పథకం అమలు జరుపుతున్నారు. (2) పాఠశాల ప్రాంగణంలో నిజాయితీ పోస్టాఫీసు

## విద్యావారోత్సవాలు

(ఆనెస్టీ పోస్టాఫీస్) నెలకొల్పారు, విద్యార్థుల నిజాయితీని నిగ్గుతేల్చారు (3) సహకార పుస్తకనిధిని ఏర్పాటుచేసి, పాఠ్య పుస్తకాలు, స్టేషనరీ వగైరాలు నెల్లూరు ధరలకే సరఫరా చేస్తున్నారు (4) 'బాలసుధ' పాఠశాల పత్రిక ప్రారంభించబోతున్నారు. (5) యు. ఎన్. ఓ. లో సభ్యత్వం సంపాదించి, ఆ సంస్థ ఆధ్వర్యాన ఆగస్టు 31 తేది జరిగిన యు. ఎన్. సమాచార పరీక్షకు విద్యార్థులను హాజరు పరచారు. (6) విద్యార్థులలో ఆర్థిక అసమానతను తొలగించి ఐకమత్యమును పెంపొందించుటకు యూనిఫారం ప్రవేశపెట్టడము జరుపబడుతున్నది. (7) బడుగ (చదువులో వెనుకబడినవారని కాబోలు!) విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించబడుతున్నాయి. (8) సంజయ్ గాంధీ పంచసూత్ర ప్రణాళికానుసారం పాఠశాల ఆవరణంలో కొబ్బరి, మామిడి మొక్కలు నాటుతున్నారు (వనమహోత్సవం ఇందిరాగాంధీ ఇరవైసూత్రాల కార్యక్రమంకాదు; అది సంజయ్‌గాంధీ యువజన ప్రోగ్రాం. సరేనా!)

–ఇవి గునుపాడు హైస్కూలు సాధించిన సేవాకార్యక్రమాలు. ఇంత వుత్సాహంగా, ఆదర్శంగా పనిచేస్తున్న ఆ హైస్కూలును, హెడ్మాష్టరు శ్రీ విజయరామయ్యను అభినందిద్దాం!

• • •

విద్యావారోత్సవ సందర్భంలో వి. ఆర్. కాలేజి ఎన్. ఎస్ ఎస్. వలంటీర్లు వంద మంది 8 తేది నార్తురాజుపాళెం హైస్కూలుకు పోయి ప్లేగ్రౌండు చదునుచేసే శ్రమదానం చేశారు ఈ కార్యక్రమాన్ని హెడ్మాష్టరు శ్రీ బి. రాధాకృష్ణారెడ్డి ఏర్పాటు చేయగా, డి. ఇ. ఓ. శ్రీ సి. ఎన్. వి. సుబ్బారెడ్డి ప్రారంభోత్సవం జరిపారు. వలంటీర్లకు ఆ మధ్యాహ్నం హెడ్మాష్టరు కమ్మని విందుచేశారు.

వి. ఆర్. కాలేజి ఎన్. ఎస్ ఎస్. వలంటీర్లకు లెక్చరర్లు రామసుబ్రహ్మణ్యం, జైనుల్లాబుదీన్, అబ్దుల్‌వహాబ్, బి సుబ్బారెడ్డిగారలు నాయకత్వం వహించారు.



నెల్లూరు నిమ్నజాతుల వుద్యోగుల సంక్షేమ సంఘం ఎం. ఎల్. సి. గా ఎన్నికైన సందర్భంగా ఆనం సంజీవరెడ్డిని ఘనంగా సన్మానించింది. వేదికపైన–సంఘ మాజీ అధ్యక్షుడు పి. పెంచలయ్య, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి సి. వి. శేషారెడ్డి.

నెల్లూరు–ఆర్. యస్. ఆర్. హైస్కూలులో విద్యావారోత్సవం చివరిరోజు జిల్లా పౌరసంబంధశాఖాధికారి శ్రీ ఎం చంద్రశేఖరయ్య మాట్లాడుతూ ప్రతిఒక్కరు కనీసం ఒకరికి చదువుచెప్పాలి అనేసూత్రాన్ని ముఖ్యంగా ఉపాధ్యాయులు, సంఘసేవా సంస్థలు చేపట్టి పనిచేయాలని కోరారు. నెల్లూరు జిల్లా అక్షరాస్యత, రాష్ట్ర జాతీయ సరాసరి అక్షరాస్యతకంటే ఎక్కువనిచెప్తూ బలహీనవర్గాలు నివసించే ప్రదేశాలలో వయోజన పాఠశాలలను నెలకొల్పవలసిందిగా శ్రీ చంద్రశేఖరం మునిసిపాలిటీలు, పంచాయతీరాజ్ సంస్థలకు విజ్ఞప్తి చేశారు

శ్రీయుతులు పోలూరు హనుమజ్జానకీరామశర్మ, టి. రఘురాం, పొదుపు ఉద్యమ అధికారులు టి. ఎస్. మూర్తి–ఎ. సత్యనారాయణ ప్రభృతులుకూడా ప్రసంగించారు ప్రారంభంలో హెడ్మాష్టరు శ్రీ కె. రామమూర్తి స్వాగత ప్రసంగం చేశారు.

• • •

అరవపాళెం హైస్కూలు హెడ్మాష్టర్ శ్రీ యు చలపతి ఆధ్వర్యంలో విద్యాపండగను జయావహంగా జరిపింది ఈ ఏడురోజుల్లో స్కూలుముందున్న గుంటలు గింటలు శ్రమదానంతో పూడ్చారు; బుక్ బ్యాంకు కోఆపరేటివ్ స్టోర్ ప్రారంభిస్తున్నారు; అన్నిరోజులూ సభలూ జరుపుతున్నారు.

సర్పంచ్ నల్లారెడ్డి దశరథరామరెడ్డి, నాయుడుపేట సిండికేట్ బ్యాంకి మేనేజరు గోపీనాథగుప్త. ఫీల్డ్ ఆఫీసరు ప్రసాద్, పాటిమిట్ట సర్పంచ్ ఏ వెంకటశేషారెడ్డి, చంద్రారెడ్డి ప్రభృతులంతా కార్యక్రమాల్లో పాల్గొన్నారు

(కొరవ మరువారం)


విజయదశమి పర్వదినాన ప్రారంభం!

( అక్టోబరు 2 తేదీ, శనివారం )

డి. ఎస్. రెడ్డి & సన్స్

16/610 సుబేదారుపేటరోడ్డు :: నెల్లూరు.

డీలర్స్

ఆల్విన్ స్టీల్ ఫర్నిచర్, ఎలక్ట్రికల్ పరికరములు

జె. జె. ఫోం ప్రొడక్టులు

మావద్ద సరసమైన ధరలకు లభించును

—డేగా వెంకటకృష్ణారెడ్డి,
మేనేజింగ్ పార్ట్నర్.

గమనిక : ఆల్విన్ స్టీలు బీరువాలు స్కీము మరియు వాయిదాల పద్ధతిలోకూడా ఇవ్వబడును.


Edited, Printed & Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Press, 170, Thipparajuvari Street, Nellore (A P.)